వైరాగ్య ప్రకరణానుబంధము

Slno. 451.

[illegible] గ్రంథమాల

వైరాగ్యప్రకరణానుబంధము.

([illegible] సంచిక.)
&
([illegible] సంచిక.)





ఇది ;

శ్రీమాన్, బ్రహ్మశ్రీ బెంగుళూరు
పండిత శ్రీనివాస భాగవత స్వాములవారిచే
[illegible]ంపబడి
శ్రీయుత [illegible] రావుగారిచే ప్రకటింపబడి

మద్రాసు
శ్రీలక్ష్మీనృసింహవిలాస ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడెను.
[illegible] 25-8-14.



ఓమ్.

శ్రీమాన్, బ్రహ్మశ్రీ బెంగుళూరు

పండిత శ్రీనివాస భాగవతస్వాములవారి

జ్ఞానవాసిష్ఠోపన్యాస సంగ్రహము

వైరాగ్యప్రకరణానుబంధము.

(ఐదవ సంచిక.)

శ్రీయుత, సి. యస్. రావుగారు యిటుల వ్రాసిరి.

క్రిందటి యుపన్యాసమున శ్రీరామచంద్రునికి పదునైదు సంవత్సరముల ప్రాయమప్పుడు రాక్షసులను సంహరించి యాగరక్షణ జేయుటకు తన వెంటపంపమని విశ్వామిత్రమహర్షి వచ్చి దశరథుని యడుగునప్పుడు రామచంద్రుడు సమస్త కార్యములయందును విరక్తిగలిగి సర్వసంగ పరిత్యాగముజేసిన సన్యాసివలె వైరాగ్యము నవలంబించి యుండెనని చెప్పబడెను.

అంత బాల్యముననే ఆరామచంద్రునకట్టి వైరాగ్య మెట్లుగలిగెనని కొందఱకు సందియముగలుగ వచ్చును. అట్లు విశ్వామిత్రుడు వచ్చి [illegible] ంగ కాలమున రామచంద్రునికి పదునైదేడుల ప్రాయమని [illegible]మునందు, "క॥ పదియేనేడుల బాలుని సదమల గుణు గాకపక్షసంయుతునిట్లే । నవయుత బుద్ధిజాలను ।" అని దశరథుడు విశ్వామిత్రునితో చెప్పినట్లున్నది. అందుననుసరించియే యీజ్ఞాన వాసిష్ఠమందున" శ్లో॥ ఊనషోడశవర్షోయం రామోరాజీవలోచనం" అనియును ఆంధ్రవాసిష్ఠమునందును "వా-వ॥ ఊనషోడశవార్షికుడు రాఘవుడల్ల । దానవులగిట్టి బవరముసల్పు యోగ్యతయు । గానబడదు" అనియును స్ప

ష్టముగ జెప్పియున్నది. మఱియును ధృవప్రహ్లాదుల కంత కన్నను యల్ప ప్రాయముననేయట్టివై రాగ్యముగలిగియుండెనని శ్రీమద్భాగవతప్రమాణ మైయున్నది. ఇకాలముననే శ్రీవివేకానందులవంటి యవ్వనదశలోనున్న వారట్టిబ్రహ్మజ్ఞానమును గలిగి యుండుటయును యిప్పుడీ సభయందున ను అట్టియవ్వనదశయందున్నవారు జ్ఞానమును బడయగోరి శ్రవణమునతి శ్రద్ధాపరవశులై జేయుచుండుటయును ప్రత్యక్షముగ జూచుచుండగా, అకాలమున అవతారమూర్తియైనయారామచంద్రున కంతటిప్రాయము నగలిగెనను విషయమాశ్చర్య కరమైనదిగాదు. గ్రంధములెట్లుప్రమాణము లనినమనతంత్రులపేళ్ళు జెప్పుకొనుటకు మనతల్లుల మాటలెట్లు ప్రమాణ ములో యట్లేయవియును ప్రమాణము లనదగును.

అయినను వేదాంతశ్రవణమునందు సారాంశములను గ్రహించి జ్ఞానమును సంపాదించుకొనవలయునను తలంపుగల అనసూయాపరులకట్టి మాటలును వాదమును అనావశ్యము. మావిడిపండ్లు దినగోరి యిరువురు మనుజు లొక మావిడితోటకుబోయిరి, వారిలో నొకడు యాతోటవానిని నయభయములచే వంచించి యొక పండు సంగ్రహించుకొని పోవలయు నను దురుద్దేశముతో నీవెవరు, నీయజమాను డెవరు, యిందున నెన్ని చెట్లున్నవి, యింత చిన్నచెట్లయందెట్లు యింత పెద్దపండ్లు ఫలించినవి యనుమాటలచే ప్రొద్దుబుచ్చుచుండెను. మరియొకడు సందడిలేక యా తోటవానిచే నొకడబ్బుపెట్టి మంచిపండొకటి దీసికొని దిని మనసుదృప్తిగ నింటికిపోయెను. తుదకామాటలాడుచుండినవాడు అస్తమానమువర కటు ల మాటలాడుచుండి ఆతోట యజమానివచ్చి కోపించగా పండు దిను ప్రాప్తిలేక వచ్చినత్రోవనె చక్కగ బోయెను. గాన మనస్సునందు సంది యమునుంచుకొనక సమాధానపరచుకొనుట సాధనచతుష్టయమునందొక ముఖ్యమైనయంశమని యిదివరకే జెప్పబడినది. అదియును "గీ॥ మనసు చల్లబడక మాటలెన్నాడిన । ముక్తిగాదు వాదశక్తిగాని । మనసే కార ణంబు మఱిబంధమునకు మోక్షమునకు" అనియును జ్ఞాపకమునందుంచు కొనవలయును.

అట్లు రామచంద్రుని వైరాగ్యస్థితినంతయును దశరధుని సభలో భృత్యులుజెప్పి రామచంద్రుని ప్రపంచవ్యాపారమునందు ప్రవేశపెట్టగల సమర్థులైన మహానుభావులెవరో తెలియదనిరి. విశ్వామిత్రు డదివిని మీరు

రామచంద్రుని యిచ్చటికి దీసికొనిరండని భృత్యులనుపంపి, రామచంద్రున కిట్టి చింత యేదైన యాపదవలనగాని ఆశాభంగమువలనగాని కలిగినది గాదు, ఇది సువివేకమువలనను వైరాగ్యమువలనను కలిగి గొప్పముక్తి ఫలమునిచ్చునది. యుక్తిచేత దీసినిబోగొట్టిన మావలె సారతరమైనసర్వోత్తమ పదమునందు విశ్రాంతినొందును అనివిశ్వామిత్రుడు చెప్పుచుండగా రామచంద్రు డచటికి వచ్చి,

శ్లో॥ ప్రథమం పితరంపశ్చా న్మునీమానైర్యకమానితా ।
తతోవిప్రాన్ తతోబంధూ న్ప్రణనామతతోగురూన్ ॥"

,మాత్రుదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అని యున్నదిగాన తండ్రియైన దశరథుడు మొదటిగురువనియును ఋషులతో సమానుడనియును, ముందు తండ్రికినమస్కరించి, పిదప వసిష్ట విశ్వామిత్రులకును, పిమ్మట తక్కినవారలకును నమస్కరించి నిలుచుండెను.

అట్లున్నరామచంద్రుని దశరథుడుజూచి "ఉత్సంగే పుత్రతిష్ఠేతి," "వత్సారమ్మని డగ్గరంబిలచి విశ్వాసంబుతో రాజునై । జోత్సంగాగ్రము జెందుమి (నాతొడయందు గూర్చుండుమీ) వనిన సర్వోత్కృష్ట తార తమ్యాసం । పత్సంపన్న వసిష్ఠ ముఖ్యముని విప్రశ్రేష్ఠ సాన్నిధ్యమం । దుత్సంగస్థితినొంద (తొడపై గూర్చుండ) గూడదని" తలంచి "భూమౌ పరిజనాస్తీర్ణే, చాసనే సన్యవిక్షతః"— "పరిజన కృతవ । స్త్రావర ణాన్వితభూమిన్ । రేపిన్ గూర్చుండెరాజ డింభకుడంతన్॥"

అట్లుభూమిపై గూర్చున్న రామచంద్రునితో, పుత్రా! వివేకము గలిగినట్టిన్ని, మంగళప్రదుడవైనట్టిన్ని, పెద్దలుజెప్పిన ధర్మములనాచరించునట్టిన్ని, అతిసులభముగ పుణ్యపదమును బొందగలిగినట్టిన్ని, నీవుమూఢునివలె యెందుకొఱ కిట్టిచింతను బెట్టుకొని క్షీణించుచున్నాడవు, యెంతవరకు చింతకు యెడమివ్వకుందువో అంతవరకు ఆపదలు నిన్నంట జాలవు అనిదశరథుడుజెప్పగా వసిష్ఠమహర్షి జూచి, దుర్వ్యాపారయుక్తమైనట్టిన్ని నిర్మూలముజేయనుశక్యముకానట్టిన్ని విషయశత్రువులనుజయించినవాడవైన నీవుఅవివేకునివలెయెందుకుయిట్టిచింతనుజెందుచున్నాడవు, అని యనుచుండగా, విశ్వామిత్రుడందుకొని, రామచంద్రా! చక్కగ కట్టబడిన యింటిని యెలుకలు ద్రవ్విపోసినట్లు నీమనస్సునందిట్లు ,శ్లో॥ కిం నిష్ఠాకే చ లేకేన । కింయుతః కారణేనతే......" ,మ॥ ఏవిషయంబుకై మరి

యము నేమిటికెంతటి దానికెందుకై । యీవిధమై మనోగృహము నెలరల రీతిగ నాధిసంఘముల్ । వావిరి ద్రొవ్వుచుండెడి నివైశమె (సీఘ్రముగ) చెప్పుము దానిబాధల । న్నీవిక జెందకుండునటునేర్పుగ బొందెద వెల్లకో ర్కెలన్॥'' అని నీమనోభావము సీఘ్రముగజెప్పుమని విశ్వామిత్రుడడిగిన, యాకాలోచితమయిన అర్ధసంపదగలవాక్యముల నాలకించి దుఃఖమును వదలి రామచంద్రుడు బదులుజెప్పదొడగెను.

స్వామీ? నేను అజ్ఞుడనైనను మీరడిగినందున నాదుఃఖకారణమును తెలిపెదను ఆలకింపుము. నేనిచట పుట్టిపెరిగి విద్యలన్నియునుజదివి సతర్కమ్మములయం దాసక్తిచే తీర్థయాత్రచేసివచ్చినంతట నాకీప్రపంచమునందలి సంసారాస్థపోయి యీవిచారముపుట్టినది.

శ్లో॥ కింనామేదం వదసుఖం । యేయంసారసంస్థితిః ।
జాయతే మృతయేలోకో । మ్రియతే జననాయచ ॥''

''గీ॥ పుట్టురూపంబులెల్లను, బొలియు (చావు)కొఱకె ।
పొలియు (చచ్చు)టెల్లను, గ్రమ్మరబుట్టుకొఱకె ।
కాని యొందును నిలుకడ, గానలేని ।
యిట్టి సంసారమున సుఖమెద్దిగలదు ।''

''శ్లో॥ అస్థిరాస్సర్వయేవైతే, సచరాచర చేష్టితాః,
సర్వాపదాం పదంపాపా, భావావిభవ భూమయః॥

''శ్లో॥ కింమే రాజ్యేన కింభోగైః, కోహంకిమిద మాగతం।
యన్మిథ్యైవాస్తుతన్మిథ్యా, కస్యనామ కిమాగతం॥''

సమస్తపదార్థములును అస్థిరములును, పాపహేతువులును, అన్నివిధములైన యాపదలకును మూలమైనదియునై యుండగా,

''గీ॥ అస్థిరంబులు సర్వంబునని యెరింగి।
రాజ్యసుఖములకెట్లను రక్తివొడము।
యేమి భోగంబునాకిది యేమివచ్చె।
నకటయెవ్వండనేనని యాత్మదలతు॥''

మరియును.—

''శ్లో॥ శామ్యతీదం కథందుఃఖ, మితితప్తోస్మి చింతయా + + x''

''శ్లో॥ సంసార దుఃఖపాషాణ, నీరంధ్రహృదయోహ్యహం।
నిజలోకభయాదేవ, గళదాష్పం నరోదిమి॥''

,,గీ॥ ఇట్టిదుఃఖంబునాకింక నెట్లుదొలగు।
నసుభయంబున దుర్వ్యథదనరుచుండు + x + ''
,,గీ॥ —— ఘనశోకమొదవిబంధులు।
వినివగచెదరనుచు నేక్వ వెరతుమునీంద్రా॥'' యీప్రకారమే,

ధనము.

,,శ్లో॥ చింతానిచయచక్రాణి, నానందాయధనానిమే।
సంప్రసూతకళత్రాణి, గృహాణ్యాగ్రే పదామివ॥''
అనేక సంకటములుగల వారికి అతిసంతానవతులగు భార్యలుగల గృహములవలె, సంసారమునందు అనేక చింతలచే చుట్టబడియుండు ద్రవ్యమున్ను దుఃఖమునేగాని సంతోషమును గలుగజేయదు, గాన,
''క॥ ఏవిషమున తలపోసిన।
నావిషముననాకు నరుచియగు సంసారం।
బేనెట్టుల దరియింపుదు।
నేవెరవున విశ్రమింతుసిద్ధచరిత్రా॥'' యిదిగాక,
,, శ్లో॥ గుణాగుణ విచారేణ, వినైవకిల పార్థివాః।
రాజప్రకృతివన్మూఢా, దురారూఢావలంబతే'',,
రాజులు గుణాగుణములను విచారించక సఖ్యమును జేయుచుండదమున ధనమున్ను వుత్తమాధమలను విచారణ సేయుగక చెంతనున్న వారిచేత జేరును,
,, శ్లో॥ —— దోషాశీవిషవేగస్య, యచ్ఛీరంవిసరాయతే॥,,
పాలచేనిండియున్న కుండలో నొకబొట్టువిషముగలసిన పాలునందంతయు నావిషవేగము యెట్లుప్రసరించునో యట్లే ధనముతోగలసి యహంకార మమకారములును యభివృద్ధినిజెందును,
,, శ్లో॥ ప్రాజ్ఞాశ్శూరాః కృతజ్ఞాశ్చ, పేశలామృదవశ్చయే।
పాంసుముష్టేవమణయః, శ్రియాతే పరుషీకృతాః॥
యెట్టిసమర్థులనైనను, యెట్టిమృదుస్వభావముగలవారినైనను దుమ్మపిడికిటిచే నదుమబడిన రత్నములవలె మూఢులుగను, కఠినమానసులుగను, జేయును;

,,శ్లో॥ మనోరమాకర్షతిచిత్తవృత్తిం। కదర్థసాధ్యాక్షణభంగురాచః।
వ్యాయామవళిగాత్రనివృత్తదేహః। శ్వభ్రోద్ధితాపుష్పలతేవలక్ష్మీః॥,,
ఒకపాముభావిలోపల సర్పముచే చుట్టుకొనబడియున్న పుష్పలతయం దున్నపుష్పమును గ్రహించుటకెంతటి ప్రయాసగలుగునో అట్లుద్రవ్యము నీచసేవాది వృత్తులచే మిగుల ప్రయాసపడి పొందదగినదియును క్షణమాత్రమున నశించునదియునునై చిత్తవృత్తి నాకర్షించుచున్నది, యని రామ చంద్రుడు ద్రవ్యసంపదస్వభావమును జెప్పెను.

ఇందున దెలిసికొనదగిన సారాంశము లేమనగా.— సదా మే, మే, యని యఱచు మేకవలెనే, ప్రపంచమునందుబుట్టు ప్రతి మనుజుడున్ను పుట్టునపుడేమియును తనతో దీసికొనిరాక తర్వాత, ,,అపత్యంమే, కళత్రం మే, గృహంమే, బాంధవాశ్చమే'' యనగా, సంతానమునాది, భార్య నాది, ఇల్లునాది, బంధువులు నావారు, అన్నియును, మే, మే, నాది, నాది, యని యఱచియఱచి చచ్చి, తనతో నేదియును దీసికొనిపోక అన్నియును వదలిపెట్టిపోయి ,,పునరపిజననం పునరపిమరణం। పునరపిజననీ జఠరేశ యనం,,— యీరీతిగ పుట్టుచు జచ్చుచు మరలపుట్టుటకు తల్లిగర్భమును మలమూత్రమయమగు మహాఘోరనరకకూపమునబడుచు, ,,జాతస్యహి ధ్రువోమృత్యుః,,— పుట్టుటగిట్టుట కొఱకే యనియును,,, ,,ఇహసంసారే ఖలుదుస్సారే,, యనియును, సంసారం సాగరందుఃఖం, యనియును, ,,యద్దృశ్యం తన్నశ్యం, యనియును యుండుటవలన, యీశరీరమును, యీ సంసారమును, కండ్లకుగనుపడుచుయితరపదార్థములన్నియును, అస్థిరములని యును, అన్నియాపదలకును, అపారమయిన దుఃఖమునకును ఆస్పదమయి నవనియును, (మిథ్య) అబద్ధములనియును, యేమాత్రమును సుఖముగాని సంతోషమునుగాని సత్పదవినిగాని యివ్వనేరవనియును చక్కగ దెలిసి కొని దృఢమయినమనస్సుతో యీశరీరసంసారాదులయందు భ్రమయును కోరికయును వదలి విరక్తిజెంది, చావును పుట్టువును దుఃఖమునులేని శాశ్వతమగు సుఖానందపదవిని బొందగల మార్గమును వెదకి సంపాదించు కొనవలయును. ధనమువలనగూడ యేమాత్రమును ప్రయోజనములేదు. ,,అర్థానేదుఃఖం, వ్యయేదుఃఖం కిమర్థం, దుఃఖభాజనం!',, ధనమునుసంపా దించుటయందున్ను కష్టమే, కాపాడుటయందున్ను కష్టమే, వ్యయపరచు టయందును కష్టమేగాన, అట్టికష్టములవలననే దుఃఖము గలుగుచున్నది.

మరియును ధనము యెంతటిసమర్థునైనను మూర్ఖునిగను కఠినమానసునిగను జేయును. ఇందుకు దృష్టాంతము.— అతిసమర్థుఁడును శాస్త్రవేత్తయును మిక్కిలి ద్రవ్యార్జన జేయుచున్న యొక ధనికునివద్దకు యొక దరిద్రవిప్రుఁడు బోయి యీడుమీరుచున్న తనకుమార్తెకు వివాహముజరుపుట కేమయిన ద్రవ్యసహాయమును జేసి యాకన్యాదాన ఫలమునున్ను, అందున జరుగు బ్రాహ్మణసంతర్పణ ఫలమునున్ను బొందుమనియాశీర్వదించి,, నహీనహిబహు దానా అన్నదానస్సమానా,, యనుమొదలయిన శ్లోకములను జెప్పి యాచించగా, ఆధనికుఁడాదరిద్రుని యతివినయవిధేయ మర్యాదలతో కూర్చుండబెట్టితానును అనేక నీతి శ్లోకములనుజెప్పితుదకునీకింతటిదరిద్రమెందుచేత గలిగినదని యడిగెనుఅందుకావిప్రుఁడునాపూర్వజన్మకర్మమువలన నేనిట్లు దరిద్రుడనైయుంచునట్లు భగవదనుగ్రహమనెను. అందుకా ధనికుఁడు, అది భగవదానుగ్రహమైయున్న అందుకు విరోధముగ నేను నీకు ద్రవ్యసహాయముజేసిన నాకు భగవదపరాధము సంభవించునని జెప్పి యేమియు నివ్వక నేబొమ్మనెను. ఇట్లుకఠినముగా జేయబడిన హృదయముగల కొందరి దురభిప్రాయము. ఇందున గూర్చి శ్రీవివేకానందస్వాములవారు "*God has created the poor in order that the rich may have an opportunity to serve Him by charity and service*" దానధర్మాదిసత్కార్యములనుజేసి భగవంతుని సేవజేయుటకు భాగ్యవంతులకు అవకాశముగలిగియుండుటకై భగవంతుఁడు బీదవారిని సృజించెను, అని యుక్తియుక్తముగ జెప్పియున్నారు. ధనమిచ్చిన మదమెచ్చును అనునట్లు అహంకారాదులను హెచ్చించును గాననే ,పరనిందబడని ధ ని కు డు పురుషోత్తమ దుర్లభంబుభువినిక్కదలపక॥, యని రామచంద్రుఁడు జెప్పినట్లు యెంతటి యాప్తబంధువులను మిత్రులనైనను క్షణమాత్రమున పరమశత్రులనుగజేయును. ధనమునుజూచి యొకమహానుభావుఁడు ,ఓధనమా, నీకుదండముబెట్టెదను, నీవు నాకండ్లకెదుటబడక తొలగిపొమ్ము, అనియొక కీర్తన నిట్టుల వ్రాసియున్నాఁడు. పల్లవి॥ పణమే, వున్నాల్ యెన్నగుణమే, దండం పణ్ణినేన్ శట్టుంయెన్ కణ్ణిల్ ముళిక్కనిల్లాదే॥ అనుపల్లవి॥ గుణమిల్లామద, మోహంక్రోధం దుర్ । మార్గముంమూర్ఖముం, యారుక్కుమేబోధిక్కుం॥ పణమే॥ చరణం॥ తేడివున్నై వైత్తు, కూడియవరుక్కు- నీ దీర్ఘాయుసు, తరువాయో । ఇని నాడియమక్కవందు, శాడిదుంబోదునీ-

సానస్ఘ్రదుముణ్, వరువారో। కూడియుపేర్గళ్, కుడియక్కేఁడుప్పాయే-కొల్లవాల్లిపిళ్ళుం; కొట్టికోడుప్పాయే। వోడివోడి అర్పత్తైపోయి అడుప్పాయే, వృత్తమగైకండాల్, వోట్టంయెడుప్పాయే॥ యని నట్లు వృత్తములనుజేరక అఘములనుజేరుచు అన్నియాపదలకును మూలకారణమై యున్నది. ఇట్లు,

సీ॥ కామమోహాది, దుష్కరశత్రుపర్గప్రతాపపరిధాన, సాధనము
ధనము, జన్మపరంపరా, సంపాదితానేక, ఘనకర్మజాల, వర్ధనము ధనము।
కైవల్యసంప్రాప్తి, కారణవైరాగ్య, ధర్మమార్గావ, రోధనము ధనము।
సకలాఘసంఘపుంజ, సంశ్రయాకారరూప, దారుణనిగళ, బంధనము ధనము।
కలిగి, గర్వంబు దొట్టి, దుఃఖంబుమదికి। చెనుచు, నజ్ఞానపావ, కేంధనము
ధనము। స్వప్నలబ్ధపదార్థంబు, చందమునను। దలచిచూడంగపట్టి, దంధనము
ధనము॥ గావున

,,క॥ వినుదుఃఖంబుల దిగద్రో।
చినపురుషుడు సౌఖ్య సక్తచిత్తుడుగాకా।
దిని వైరాగ్యము జెందిన।
ననుపమమగుపరమపదము నమ్మోయిజేర్చున్॥ అనగా

సంసారబంధమునందుగల దుఃఖము మనస్సునందుదోచిన మనుజుడు, అట్టిసంసారము నందు బడి, సౌఖ్యముకు గోరక, అందునబడకయే, యాదినుండివైరాగ్యమార్గము నవలంబించిన, నదియే పరమపదమునకు దీసుకపోయి జేర్చునని, శ్రీమహాభారత శాంతి పర్వము చతుర్థాశ్వాసమున భృగుమహర్షి భరద్వాజునకు జెప్పినటుల, శ్రీరామచంద్రుడును సంసారబంధమున బడక పూర్వమిదనమనస్సునందు దుఃఖము గలిగినతక్షణ మేతన వివేకము వలన యంతబాల్య దశయందే యట్టి గట్టి వైరాగ్యమును గలిగి యుండెను.



ఓమ్.

శ్రీమత్, బ్రహ్మశ్రీ బెంగుళూరు

పండిత శ్రీనివాస భాగవతస్వాములవారి

జ్ఞానవాసిష్ఠోపన్యాస సంగ్రహము

వైరాగ్యప్రకరణానుబంధము.

(ఆరవ సంచిక.)

శ్రీయుత, సి. యన్. రావుగారు యిటుల వ్రాసిరి.

అట్లు శ్రీరామచంద్రుడు సంసార ప్రయోజనసిద్ధికి ప్రధానంబైన ధనముయొక్క స్వభావమును, దానియందున తనకుగల వైరాగ్యమును జెప్పి, విశ్వామిత్రునితో మరల నిట్లనెను. స్వామీ, మరియొకటి యేదియనిన; ధనముగలిగియుండినయెడల బహుకాలము భోగించుటకై మనుజులు అపేక్షిందునట్టి

ఆయువు.

"శ్లో॥ ఆయుః పల్లవకోణాగ్ర - లవాంబుకణభంగురం ।
ఉన్మత్తమివసంత్యజ్య - యాత్యకాండేశరీరకం ॥"

ఈఆయువు (ప్రాణము) చిగురుటాకుకొనయందుండు వుదకబిందువువలె అనగా, తలక్రిందుగానుండెడు ఆకు, అందులో మృదువైన చిగురుటాకు, దానియొక్క కొనయందు ముత్యపుతొంగటమువలె నంటుకొనియుండు నీటిబొట్టు యెప్పుడు జారిపడినను పడిపోవును, అటువలెనున్ను, పచ్చివాడు వున్నచోటనుండి యెట్టిసమయమునందైనను లేచిపోవును, అట్టి

వలెనున్న, యున్నదిగాన, ఆయువు, జ్ఞానమునందు ముదరని అజ్ఞానమను చిగురుటాకువంటి శేతప్రాయమునసే గాని మరియెప్పుడైననుగాని శరీరమునుండి చెప్పకనే లేచిపోవును.

„శ్లో॥ విషయాశీవిషాసంగ - పరిజర్జరచేతసాం ।
అప్రాప్తాత్మవివేకానా - మాయురాయాసకారణం ॥"

ఇంద్రియవిషయములను సర్పములయొక్క సంసర్గముచే చెడియున్న చపలచిత్తవృత్తిగలిగి ఆత్మజ్ఞానములేనివారలకు దీర్ఘమగు ఆయువు వుండియును ఆయాసకారణమగునుగాని సుఖమున కేమాత్రమును సాధకము గాదు. సుఖములేక, ఆయువు ఆయాసకరమైన దుఃఖము కలుగుటకు కారణము. అజ్ఞానమువలన గలిగిన చిత్తచాపల్యము, చిత్తచాపల్యమునకు కారణము, సంసారబంధము, సంసారబంధమునకు కారణము సంతానము, సంతానమునకు కారణము కళత్రము (భార్య) ఇట్లు అన్నిటికిని మూలకారణమైన కళత్ర మెట్టిదనగా,

„శ్లో॥ యాం ఆరాధ్యాం, నగణితమిదం, జీవితంవాధనంవా ।
యస్యాఃప్రీతిః, మనసికవితా, జ్యాయసీ మోక్షతోః ।
సైవేదానీంవయసిచలితే, సంప్రహీణేచవిత్తే ।
తూలాయాపి, త్రిపురహర, మాం మన్యతేనైవభార్యా ॥"

యని నీలకంఠదీక్షితులవారు కలివిడంబరము, అను గ్రంథమునందు జెప్పియున్నట్లు, అర్థప్రాణములకన్నను, కళత్రమే ప్రధానముగను మోక్షకారిణిగను యెంచుకొని పూజించుచుండినను తుదకట్టి కళత్రముగూడ భర్తయొక్క వార్ధకదశయందునగాని రిక్తదశయందునగాని యాభర్తను యేమాత్రము లక్ష్యముబెట్టక విడనాడును, కడవరకు తనకు సుఖకరమని యెంచియున్న యట్టి జ్ఞానహీనునికి అత్యాప్తమైనదనుకొనిన దనకళత్రమే అట్లు తనను విడనాడినవానికి ఆయువు అతిబరువై ఆయాసకరమనిదోచి దుఃఖమును గలిగించుటకు వేరేమి కారణముగావలయును.

రామచంద్రుడు మరియు నిట్లనియె:— ఓమునీంద్రా! స్థిరమైన వస్తువునందు నమ్మకముగలవాడనై అస్థిరమయిన శరీరమును స్థిరమయిన

దనుకొని సంసార మను మేఘమునందు మెరుపుతీగవంటి అస్థిరమయిన ఆయువునందు నాకు ఆసక్తిలేదు. గాలినైన నునుబట్టి నిలుపవచ్చును, ఆకాశమునైనను నలుకవచ్చును, నీటిపైలేచి యణగెడి అలలనైనను జేర్చిపట్ట వచ్చునుగాని, అస్థిరమయిన యీఆయువునందాసక్తిని పెట్టతగదు. శరత్కాలమునందు వేగముగ బారుచుండెడి మేఘమువలెను, చమురులేని దీపమువలెను, చిన్న అలలవలెను చంచలమయిన యీఆయువు పోతూనేయున్నదిగాని స్థిరముగ నిలువడములేదు.

"శ్లో॥ అవిశ్రాంతమనాశ్వాస్య - మాయురాతతమీహతే ।
దుఃఖాయైనవిమూఢోంత - గర్భమశ్వతరీయథా ॥"

గుఱ్ఱమువలన గాడిదెయందుబుట్టిన సంకరగాడిదెకు అశ్వతరి, యని పేరు. అట్టిఅశ్వతరికి గర్భము నిలిచెనేని యది చచ్చునని వాడుక, గాన ఆత్మవిశ్రాంతిలేని మూఢుడు బ్రహ్మజ్ఞానచింతలేక వ్యర్థముగ యీగాడిదె గర్భమువలె దుఃఖముకొఱకే దీర్ఘాయువును గోరుచున్నాడు.

(ఇందుకొక దృష్టాంతము:— ఒకానొక మనుజుడు యొకధనికుని యింటబుట్టి చదువును సంధ్యయును యేమియునులేక చల్లముగా పెరుగుచుండి, మంచి యవ్వనమునందు తండ్రిచనిపోవుటవలన ద్రవ్యమంతయును దనచేతికివచ్చి తనయింటికి తానే ప్రభువై, ధన వనితావిషయాదులయందు విచ్చలవిడిగ దనమనస్సును విడచి పరమ అజ్ఞానియై దిరుగుచుండెను,

శ్లో॥ యవ్వనం ధనసంపత్తిః ప్రభుత్వ మవివేకతా ।
యేకైకమప్యనర్థాయ కిం యత్ర చతుష్టయం ॥"

అనునట్లు, యవ్వనమును, ధనమును, ప్రభుత్వమును, అవివేకమును, అను యీనాలుగింటిలో, ఒక్కటొకటియే అనర్థమునకు కారణమైయుండగా, యీనాలుగును గలిగియుండినట్టివానికి మిక్కిలి అనర్థకారియై స్త్రీ విషయాదుల వలనను జూద పానాదులవలనను వున్న ధనమెల్లనుబోయి దరిద్రుడై రోగపీడితుడై తనకు షష్టిపూర్తియగునంతకు మిగుల బలహీనతచే శల్యగతుడై నిలువనిల్లులేక లజ్జా దుఃఖములతో తనగ్రామమున తల

తప్పించి పొరుగూరికిబోయి బ్రదుకదలచి మిగుల ఆయాసముతో నడవలేక యెండగొట్టున అతి బడలికతగిలి బోవుచుండగా, దారిలో ధర్మార్థము చలిపందిలి పెట్టుకొనియున్న యొకవృద్ధ్యాత్ముడు జూచి జాలిపడి అయ్యా, యికను యొక అడుగైనను బోజాలవు యిందునవచ్చి దప్పిదీర్చుకొని కొంచము విశ్రమించుమని చెప్పగా, ఆముసలివాడు "అయ్యో! వాడు నశించిపోనుగాక, వానికి బొత్తిగబుద్ధిలేదు, వాడు నశించిపోనుగాక" యని శపించసాగెను. ఎవరి నట్లు దిట్టెదవని యావృద్ధ్యాత్ము డడుగా, ఆముసలివాడు, యెవరినిగాదు సృష్టికర్తయని పేరుపెట్టుకొనియున్న యాబ్రహ్మను దిట్టెదను; మనుజునకు "శతమానం భవతి" యని నూరేండ్లు విధించినవాడు యేబదియేండ్లు గడచిన వెంటనైనను, నలువదితొమ్మిది, నలువది యెనిమిది, యని మరల ప్రౌఢత్వమునకు దీసుకరాక, అరువది, డెబ్బది, యెనబది, యని యిట్టిభారమగుయిన ముదిమికి దీసికొనిపోవు యాబ్రహ్మను గదా దిట్టుచున్నాను, అనెను. ఆరీతిని ఆత్మజ్ఞానములేనివారలకు ఆయువు ఆయాసమునకే కారణమగును. అట్లు ఆయాసమునకు కారణమనియును మోయుటకు భారమనియును యెఱిగియుండియును ఇంద్రియవిషయాది అజ్ఞానముచేత మరలగోరుచుందురు.)

"శ్లో॥ ప్రాప్యం సం ప్రాప్య తేయేన । భూయోయేనన శోచ్యతే।
పరాయానిర్వృతేస్థానం - యత్తజ్జీవితముచ్యతే॥"

యే ఆయువుచే బ్రహ్మజ్ఞానములభించునో, యే యాయువు దుష్కర్మలనుజేసి తిరుగా దుఃఖములను చెందవో, యేయాయువు వుత్తమమైన అచల నిర్వాణ సుఖానందమునకు స్థానమగునో అట్టిదియే, ఆయువుగాని తక్కినది యాయువుగాదు. అనగా, తక్కినవారి బ్రతుకు బ్రదుకుగాదు.

"శ్లో॥ తరవోపిహిజీవంతి - జీవంతి మృగపక్షిణః।
సజీవతిమనోయస్య - మననేనైవజీవతి॥

మృగములు, పక్షులు, వృక్షాదులుగూడ జీవించుచున్నవి. వాటివంటి బ్రతుకు బ్రతుకు గాదు. యెవడు బ్రహ్మ వస్తువును సదా మననము చేయుచున్నాడో, అట్టివానిదే బ్రదుకనదగును. జగమునందు జననమృత్యు

జ్ఞానమును సంపాదించి మరల జననములేనిపదవిని బొందువారెవరో అట్టి వారలే జనన మె_త్తినవారుగాని ,, శేషాజఠరగర్భాః, తక్రిప్తినవారు మూస లిగాడిదెతో సమానులు అని రామచంద్రుడు చెప్పెను.

,,శ్లో॥ భారో వివేకినశ్శాస్త్రం - భారోజ్ఞానంచరాగిణం।
అశాంతస్య మనోభారో - భారోనాత్మ విదోవపుః॥

వివేకములేనివానికి శాస్త్రము బరువుగనుండును, చిత్తశాంతి లేనివానికి మనస్సు బరువుగనుండును రాగద్వేషాది గుణములుగలవానికి ఆత్మజ్ఞానము బరువుగనుండును,

ఇట్లు చిత్తవిశ్రాంతిలేక అజ్ఞానమునందుబడియున్నవారికి శరీరమును, సౌందర్యమును, ఆయువును, మనస్సును, విద్యయును, బుద్ధియును, అహంకారమును, అన్నిచర్యలును, బరువులై, బరువును నతికష్టముతో మోయువానికివలె దుఃఖకరములైయుండును. ఇట్టిచిత్తవిశ్రాంతిలేని దుఃఖమునకు 'మనయేవమనుష్యాణాం' అను శ్లోకమునందు యిదివరకే చెప్పబడినట్లు మనస్సే కారణమైయున్నది. ఇందువిషమై శ్రీరామలింగస్వామి వారిట్లు శివునితో మొరబెట్టుకొనిరి,

"నాకె పడుంపాడు,శివమే, ఉలఘిర్నవిలుం, పజ్జిత్తాకె పడుమో, శొల్లత్తాపమమో, యెణ్ణత్తాకె పడుమో + + + "

ఓస్వామీ ! నేను పడునట్టి పాట్లు ప్రపంచమునందు దూదికూడా పడదు. అనగా, ప్రత్తికాయను దెచ్చి దూదిగాగొట్టి, నూలుగా వడికి, వస్త్రముగా నేసి, కట్టికట్టిమాపి, గుంజిగుంజి, పిండిపిండి, ప్రాతపేలికలైనవెనుకగూడ విడువక దివిటీలకు జుట్టి చమురునం దడపి కాల్చెదరు. ఇట్టిదూది పడుపాట్లనైనను యెంచదగును గాని నేను పడుపాట్లను యెన్నదరముగాదు, చెప్పను దరముగాదు, అని మొరబెట్టుకొనిరి. మరియును, చిత్త విశ్రాంతికొఱకై శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులవారిట్లు జెప్పిరి.

" శ్లో॥ కరస్థే హేమాద్రౌ, గిరిశ, నికటస్థే ధనపతౌ।
గృహస్థే, స్వర్భూజామర, సురభిచింతామణిగణే।
శిరస్థే, శీతాంశౌ, చరణయుగళస్థేఖిలశుభే।
కమర్థం, దాస్యేహం, భవతు, భవదర్థం మమమనః"

అనగా:ఓపరమేశ్వరా! నిన్ను స్వర్ణముతో పూజింతుననిన హేమాద్రియే నీచేతనున్నది, ధనముతో పూజింతుననిన కుబేరుఁడే నీసమీపమునందున్నాడు, ఫలాదిభక్ష్యములతో పూజింతుననిన కోరిన కల్పనిచ్చెడి దేవలోక చింతామణి నీకున్నది, నీకు అభిషేకముచేయవలెనని యభిషేకముచేసినను చల్లపరచుటకు, శీతాంశుడే (చంద్రుడే) నీశిరమునందున్నాడు, శుభకరములైన పుష్పాదులతో పూజింతుననిన, సర్వశుభములును నీపాదములయందే యున్నవి. గాన, నాదాస్యమువలన నేమియును ప్రయోజనములేకయున్నందున అతిప్రియాసపడి జ్ఞానవైరాగ్యముల నిలకడగబెట్టుకొనియున్న నిర్మలమయిననామనసును నీకర్పించెదను. అని జెప్పిరిగాన మనసును దుర్వృత్తులయందు ప్రవర్తింపజేయక నిర్మలముగ నిలిపి శీఘ్రముగ భగవదర్పితముజేయను ప్రయత్నించవలయును.

" శ్లో॥ దుర్జనస్సజ్జనేనేవ - యౌవనేనవియుజ్యతే ॥"

సజ్జనుడు దుర్జనునితో సహవాసముచేసికొన్న దినములకే వాడు దుర్జనుడని దెలిసికొని వానిని యనాదరణజేసి విడనాడిపోవునట్లు ఆయువు యీశరీరమును వదలి యెప్పుడైనను లేచిపోవును. ఇది జ్ఞాపకమునందుంచుకొనక కొందరు బాల్యదశయందున్నప్పుడు కౌమారమున్నదిగదాయనియును, కౌమారమునందు, యౌవనమున్నదిగదాయనియును, యౌవనమునందు, వార్ధికదశయున్నదిగదా, అప్పుడు జ్ఞానము సంపాదించుకొనవచ్చుననుకొని కాలము వ్యర్థముగ గడపెదరు. అనిత్యమయిన ఆయువు శరీరమునందుండగనే బాల్యయౌవనదశలని యోచించక ఆత్మానాత్మవివేకమును సంపాదించుకొని ఆయువు యెప్పుడు యీశరీరమును వదలిపోయినను మరల పుట్టిజన్మమునులేని పదవినిబొందుటకు సిద్ధముగ నుండవలయును. అట్లుగాక, వ్యర్థముగ కాలముగడపి శరీరమును వదలిపోవువానిని గురించి యొకమహానుభావు డిట్లు జెప్పెను:—

"నందవనత్తిల్ - ఓగాండి - అవన్ నాలారుమాదమాయ్, కుయవనై వేండీ। కొండువందాన్ వోరుత్తోండి। అవన్ కూత్తాడి - కూత్తాడీ - పోట్టుడిచ్చాండీ॥ తపదండ్ది - నానన్ది - నానా॥"

ఈపల్లవి, నాది, నేను, అను మమకారాహంకారములను దెలుపుచున్నది. యెట్లనిన.—

ఒకడు పదిమాసములుగా నొక కుమ్మరవానిని ప్రార్థించి యొక ఘటమును, (కుండను) సంపాదించి తెచ్చుకొని నాది నేను అని యాడియాడి యాకుండను కొన్నినాళ్లు అన్నిపాట్లనుబెట్టి కడపట వ్యర్థముగ పగలగొట్టెను అనగా, తల్లిగర్భమునందున్న పదిమాసములున్న భగవంతుని ప్రార్థించి యీశరీరమును దెచ్చుకొని భూమిపైబడి అహంకార మమకారాదులచే కొన్నినాళ్లు అన్నియాటలాడి అన్నిపాట్లనుబడి తుదకీ శరీరమును దెచ్చికొనియు వ్యర్థుడై అవసానకాలమువర కాత్మజ్ఞానము లేకయే మృతిబొందుచున్నాడని యర్థము. ఇందున కొక దృష్టాంతము. ధనికు డొకడు దాను అనుభవించక యొకరికిని బెట్టక దానధర్మమనునది మొదలే లేక వృద్ధాప్యమువరకు అర్థాపేక్షతో అలయుచుండి అవసానకాలమం దవస్థపడుచుండగా యతనిభార్యజూచి, విచారపడుచు నీవెంత సంపాదించియును అనుభవించుటకు ప్రాప్తము లేకపోయెను. ఇకను ముందు కనుభవించుటకైనను మనకు సంతానములేకపోయెను, నీకెప్పుడు యేమికావలయునని యున్నదని యడుగగా, నాకేమియు నక్కరలేదు గాని నావద్దనున్న యీదీపమునందు రెండువొత్తులువేసి చమురు శీఘ్రముగ కాజేసి యవరికొంపగూల్చ నున్నావని అడిగెను. ఇట్లు అవసానకాలమువరకును అజ్ఞానాంధకారమునందుబడి చెడిపోక, అస్థిరమయినట్టియును, సుఖములేనట్టియును, సారములేనట్టియును, గుణములేనట్టియును, మరణభాజనమైనట్టియును అగు ఆ[illegible] వస్తువు ప్రపంచమునందు మరియొకటిలేదని [illegible], అనే[illegible] యెన్నియోతపములుజేసి తెచ్చికొనిన యీజన్మమును వ్యర్థముగా [illegible] శ్రీశంకరులవారు చెప్పినటుల వృథాముగ మనస్సును భగవంతునియం దర్పించి జన్మము సార్థకమగునట్లు గడుపవలెను.

(ఈదినము యుపన్యాసాంతమున, శ్రీభాగవతస్వాములవారు సభవారి నుద్దేశించి యిట్లు జెప్పిరి. మీరందరింత శ్రద్ధావంతులై వచ్చి యీ వేదాంతశ్రవణమును జేయుటమునుజూచి నేను మిక్కిలి సంతసించుచున్నాను. నాశరీరపటుత్వము కొంతమట్టుకు తగ్గుచున్నది. నేను యిచ్చట ఇంకి యెంతకాల మిట్లు యుపన్యాసము చెయ్యగలనో చెప్పజాలను. నేను ధనార్జనాసక్తుడనై యీయుపన్యాసమును జేయ బూనుకొనినవాడను గాను. నేను యెట్టివిధమైన సన్మానము గోరియుండలేదు. శ్రవణకాలమున మీరు తప్పక శ్రమపడికొనివచ్చి శ్రద్ధగలవారై వినిన విషయములను మరచిపోక మనస్సునందుంచుకొని సదా మననముజేయుచు జ్ఞానవంతులై నాకు సంతోషమును గలుగజేయవలయునను సన్మానమునే గొప్ప సన్మానమని నిశ్చయముగ నేనెంచియున్నాను. అని నిండు పుత్రివాత్సల్యము నొలుకునట్లు జెప్పిరిగాన సభవారందరును శ్రీస్వాములవారు చెప్పిన నియమమును జవదాటక శిరసావహించియుందురు గాక. ఇట్లు, యీయుపన్యాస సంగ్రహ విలేఖకుడగు సభవారి విధేయుడు.)

— —

107H6